క్లుప్తంగా

సీజనల్ వ్యాధులపై అప్రమత్తత అవసరం

హనుమంతునిపాడు: సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని డాక్టర్ మూరక ప్రతాపురెడ్డి అన్నారు. ఆస్పత్రిలో ఏఎన్ఎంలకు, ఎంఎల్ హెచ్‌పీఓలకు గురువారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంఎల్ హెచ్‌పీఓలు ఏఎన్ఎంలు ఆరోగ్య ఉపకేంద్రాల్లో ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. ఆరోగ్య కేంద్రాలకు వచ్చిన ప్రజలకు మెరుగైన వైద్య సేవలందించాలన్నారు. ఉపకేంద్రాల పరిధిలో కుష్టువ్యాధిగ్రస్తుల వివరాలు సేకరించి నివేదిక తయారు చేయాలన్నారు. సీహెచ్‌ఓ కేవీ చెన్నయ్య, సూపర్వైజర్లు, ఏఎన్ఎంలు, ఎంఎల్ హెచ్‌పీఓలు, సిబ్బంది పాల్గొన్నారు.

ఓపెన్ ఇంటర్‌కు దరఖాస్తుల ఆహ్వానం

మద్దిపాడు: స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఈ ఏడాది నుంచి ఓపెన్ యూనివర్సిటీలో ఇంటర్మీడియెట్ కోర్సు చదివేందుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ ఆర్.కోటయ్య గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. వివిధ కారణాలతో చదువు మధ్యలో ఆపివేసిన విద్యార్థులను తిరిగి కళాశాలలో చేర్పించి విద్యను కొనసాగేందుకు ప్రభుత్వం నూతన విద్యావిధానానికి శ్రీకారం చుట్టిందని పేర్కొన్నారు. కళాశాల డ్రాపౌట్స్ విద్యార్థులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని కోరారు.

పాఠశాల తనిఖీ

హనుమంతునిపాడు: కాంప్లెక్స్ చైర్మన్ జీవీ సురేష్ బాబు గురువారం కొండారెడ్డిపల్లి ప్రాథమిక పాఠశాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల హాజరు, రోలు, ఉపాధ్యాయుల హాజరు రికార్డులు, మధ్యాహ్న భోజన నిర్వహణ రికార్డులు పరిశీలించారు. అనంతరం భోజనం రుచి చూశారు. ఈ సందర్భంగా జగనన్న గోరుముద్ద పథకంలో మెనూ తప్పక అమలు చేయాలన్నారు. హెచ్ఎం యర్రంరెడ్డి తిరుపతరెడ్డి, ఉపాధ్యాయులు ఉన్నారు.

ఈ క్రాప్ త్వరితగతిన పూర్తి చేయాలి

పీసీపల్లి: పెండింగ్ ఈ క్రాప్‌ను త్వరితగతిన పూర్తి చేయాలని వ్యవసాయాధికారి వెంకటస్వామి అన్నారు. స్థానిక ఆర్బీకేలో సిబ్బందితో సమావేశంనిర్వహించారు. మండలంలో 368 మంది రైతులకు ఈ క్రాప్ పెండింగ్ ఉందన్నారు. ఈ నెల 25 లోగా ఈ క్రాప్ పూర్తి చేయాలని, లేకుంటే ప్రభుత్వం నుంచి వచ్చే క్రాప్ ఇన్సూరెన్సు, పీఎం కిసాన్, పంట నష్టపరిహారం వర్తించవచ్చన్నారు.

నలుగురు జూదరులు అరెస్టు

● రూ.29.220 స్వాధీనం

జరుగుమల్లి(సింగరాయకొండ): జరుగుమల్లి మండలం రామచంద్రాపురం పొలాల్లో పేకాట శిబిరంపై సెబ్ పోలీసులు గురువారం దాడి చేశారు. నలుగురు నిందితులను అదుపులోకి తీసుకుని, వారి నుంచి రూ.29,220 నగదు స్వాధీనం చేసుకున్నట్లు సెబ్ ఎస్సై దయాకర్ వివరించారు. నిందితులను కోర్టులో హాజరుపరచనున్నట్లు చెప్పారు.

అర్జీలను సత్వరమే పరిష్కరించాలి

పొన్నలూరు: సచివాలయంలో ప్రజలు అందజేసే అర్జీలను సత్వరమే పరిష్కరించాలని ఎంపీపీ కొండాబత్తిన మాధవరావు సూచించారు. మండంలోని కోటపాడు సచివాలయాన్ని గురువారం ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సిబ్బంది హాజరు రిజిస్టర్‌ను పరిశీలించారు. ఎంపీపీ మాట్లాడుతూ.. సచివాలయ సిబ్బంది సమయపాలన పాటించి, ప్రజల సమస్యలు పరిష్కరించాలన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో గుర్తించిన సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని చెప్పారు. ఆయన వెంట జేసీఎస్ కన్వీనర్ పిల్లి తిరుపతిరెడ్డి ఉన్నారు.

గృహ సారథులు ఎంతో కీలకం

వలేటివారిపాలెం: సచివాలయ గృహ సారథులు పార్టీకి రథ సారథులుగా ఉంటూ పార్టీ విజయానికి కృషి చేయాలని జేసీఎస్ మండల కన్వీనర్ అనుమోలు వెంకటేశ్వర్లు అన్నారు. మండలంలోని కాకుటూరులో మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమంలో భాగంగా కాకుటూరు సర్పంచ్ నత్త బాబురావు అధ్యక్షతన సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గృహ సారథులు ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించాలన్నారు. అర్హులకు ప్రభుత్వ పథకాలు రాకుంటే వాటిని అందజేసే బాధ్యత పై ఉందన్నారు. కూనిపాలెం గ్రామంలో కూడా అవగాహన సదస్సు నిర్వహించారు. నత్తా బాబురావు, కుంబాల కాంతికుమార్, దివి వీరయ్య, దామా వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

లింగసముద్రం: ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులందరికీ అందేలా చూడాలని సచివాలయ కన్వీనర్ల కో ఆర్డినేటర్ వరికూటి క్రిష్టారెడ్డి అన్నారు. మండలంలోని పెదపవని, ముత్యాలపాడు గ్రామాల్లో సచివాలయ కన్వీనర్లు, గృహసారథులతో అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. గృహ సారథులు వారికి కేటాయించిన ఇళ్లకు తిరిగి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అందజేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికీ అందేలా చూడాలన్నారు. సర్పంచ్‌లు మందా మరియమ్మ, దామా సీతారామయ్య, ఎంపీటీసీ షాహినా, నాయకులు డాక్టర్ చెన్ను ప్రసాద్, కె.వెంకటప్పనాయుడు, కన్నె రాజారావు, ఎం.వెంకటేశ్వర్లు, దర్గా బాబు, బత్తిన మధు పాల్గొన్నారు.

మారిన కోవూరు రోడ్డు రూపురేఖలు



గుంతలమయంగా ఉన్న కోవూరు రోడ్డు



రూ.1.58 కోట్లతో నిర్మించిన తారురోడ్డు

- రూ.1.58 కోట్లతో తారు రోడ్డు నిర్మాణం
- పనులు ప్రారంభించిన రెండు నెలల్లో పూర్తి
- ఆనందం వ్యక్తం చేస్తున్న ప్రయాణికులు

కందుకూరు రూరల్: కందుకూరు నుంచి కోవూరు మీదుగా పందలపాడు వెళ్లే రోడ్డు రూపురేఖలు మారిపోయాయి. ఆ రోడ్డులో వెళ్లాలంటే ప్రయాణికులు నానా అవస్థలు పడే వారు. అలాంటి రోడ్డు ప్రస్తుతం తారు రోడ్డుతో ప్రయాణానికి సౌకర్యవంతంగా మారింది.

మరమ్మతులకు లేక ఎన్నో ప్రమాదాలు..

కందుకూరు నుంచి కోవూరు మీదుగా పందలపాడు గ్రామం వరకు పద్నికిలోమీటర్ల తారు రోడ్డు నిర్మించారు. గత ప్రభుత్వాలు కేవలం గుంతలు పడినప్పుడు మరమ్మతులు చేసి చేతులు దులుపుకునేవారు. గత పదేళ్ల నుంచి ఆ రోడ్డుపై కనీసం గంప మట్టిపోసిన దాఖలాలు లేవు. దీంతో తారు లేసి పోయి గ్రావెల్ రాళ్లు బయట పడ్డాయి. గుంతలతో పాటు రాళ్లు ఉండడంతో రోడ్డుపై ప్రయాణం వాహనదారులకు నరకం కనిపించేది. ఆటోలు, ద్విచక్ర వాహనాలు, నూతన వ్యక్తులు ప్రయాణించే సమయంలో గుంతలు కనిపించక అనేక ప్రమాదాలు సంభవించాయి.

రెండు నెలల్లోనే పూర్తిగా..

రోడ్డు పూర్తిగా దెబ్బతినడంతో తారురోడ్డు నిర్మించేందుకు రూ.1.58 కోట్లను ప్రభుత్వం మంజూరు చేసింది. నవంబర్ 18వ తేదీన రోడ్డు నిర్మాణం భూమిపూజ చేసి ప్రారంభించారు. రెండు నెలల్లో తారురోడ్డు నిర్మాణం పూర్తి చేశారు. రోడ్డు నిర్మాణంతో ఇటూ కోవూరు, పందలపాడు గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. వీరిలోపాటు నరిశెట్టివారిపాలెం, జిల్లెళ్లమూడి గ్రామస్తులు, జరుగుమల్లి మండలం నర్సింగోలులో ఉన్న శివాలయంగా కందుకూరు ప్రాంతాల నుంచి వచ్చే భక్తులు కూడా ఈ రోడ్డులో ప్రయాణిస్తుంటారు. నర్సింగోలుతో పాటు కామేపల్లి, కొండపికి వెళ్లే ప్రయాణికులకు కూడా ఈ రోడ్డులోనే ప్రయాణిస్తుంటారు.



ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు:

ఏళ్ల తరబడి రోడ్డు మరమ్మతులకు నోచుకోక గుంటలు మిట్టలుగా మారిపోయాంది. తారురోడ్డు కాస్తా గ్రావెల్ రోడ్డు మారింది. రోడ్డులో ప్రయాణం చేయాలంటే నరకం కనిపించేది. ఎమ్మెల్యే మానుగుంట మహీధర్‌రెడ్డిని అడిగిన వెంటనే నిధులు మంజూరు చేయించి రోడ్డు నిర్మాణం చేయించారు.

ఆవుల మాధవరావు, సర్పంచ్, కోవూరు



రోడ్డు రూపురేఖలు మారాయి:

రోడ్డు రూపురేఖలు మారాయి. నిధులు మంజూరైన వెంటనే రోడ్డు నిర్మాణం పూర్తి చేశారు. నాణ్యమైన రోడ్డు పనులు ప్రారంభించిన రెండు నెలల్లోనే పూర్తి చేశారు. రోడ్డు నిర్మాణంలో కోవూరు, పందలపాడు ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

కె.వసంతరావు, కోవూరు

టీడీపీని వీడి వైఎస్సార్ సీపీలో చేరిక



కండువాలు కప్పి పార్టీలోకి చేర్చుకుంటున్న హుసేన్‌రెడ్డి

పామూరు: పామూరుతో పాటు బొట్లగూడూరు గ్రామ పంచాయతీకి చెందిన 17 కుటుంబాల వారు గురువారం టీడీపీని వీడి వైఎస్సార్ సీపీలో చేరారు. స్థానిక వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో బొట్లగూడూరు ఎంపీటీసీ పోలినేని శ్రీనివాసులు ఆధ్వర్యంలో నల్లబోతుల హరీష్‌తో పాటు పలువురికి పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గంగసాని హుసేన్‌రెడ్డి కండువా వేసి వారిని పార్టీలో చేర్చుకున్నారు. హుసేన్‌రెడ్డి మాట్లాడుతూ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై అధికశాతం ప్రజలు వైఎస్సార్ సీపీ వైపు మొగ్గు చూపుతున్నారన్నారు. పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ సంక్షేమపాలన, ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్‌యాదవ్ పనితీరుకు ఆకర్షితులమై పార్టీలో చేరినట్లు తెలిపారు. కార్యక్రమంలో కోఆప్షన్ సభ్యుడు షేక్.నాయబ్‌రసూల్, గట్లా విజయభాస్కర్‌రెడ్డి, బాలిరెడ్డి, పాలేటి ప్రేమ్ పాల్గొన్నారు.


పశుపోషకులకు 60 శాతం సబ్సిడీపై దాణా



సచివాలయ సిబ్బందితో మాట్లాడుతున్న డాక్టర్ బేబిరాణి

సింగరాయకొండ: పశుపోషకులకు ప్రభుత్వ పథకాలను వివరించి లబ్ధిపొందేలా అధికారులు కృషి చేయాలని పశుసంవర్ధక శాఖ జేడీ డాక్టర్ బేబిరాణి సూచించారు. మండల కాంప్లెక్స్‌లోని ఆర్బీకే-3 లో గురువారం నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. పశుపోషకులకు టీఎంఆర్ దాణాను 60 శాతం సబ్సిడీపై అందిస్తున్నట్లు తెలిపారు. 25 కేజీల దాణా 162.50 రూపాయలకే ఇస్తున్న విషయాన్ని రైతులకు తెలియజేయాలని చెప్పారు. ప్రతి రైతుకూ కిసాన్ క్రెడిట్ కార్డు అందేలా చూడాలన్నారు. పశువైద్యాధికారి డాక్టర్ హజరత్, డాక్టర్ చంద్రశేఖర్, సిబ్బంది పాల్గొన్నారు.

ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన



మాట్లాడుతున్న డీఆర్‌డీఏ పీడీ బాబూరావు

సింగరాయకొండ: డ్వాక్రా మహిళలకు ఆర్థిక అక్షరాస్యత కల్పించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేస్తున్నాయని డీఆర్‌డీఏ పీడీ బాబూరావు పేర్కొన్నారు. స్థానిక ఐకేపీ కార్యాలయంలో గురువారం మధ్యాహ్నం వీఓఏల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆన్‌లైన్ మోసాలు, బ్యాంకులో రుణం పొందడం, తిరిగి చెల్లించడంపై అవగాహన కల్పించారు. సింగరాయకొండలో కూడా మహిళా మార్ట్ ఏర్పాటు చేస్తామని చెప్పారు. వీఓఏలు అక్రమాలకు పాల్పడితే చర్యలు తప్పవని హెచ్చరించారు. బ్యాంక్ లింకేజీ డీపీఎం బి.సుబ్బారావు, లైవ్లీ హుడ్స్ డీపీఎం డేవిడ్, కొండపి ఏసీ రాంబాబు, ఏపీఎం డి.జయరాజ్, సీసీలు పాల్గొన్నారు.

పార్టీ బలోపేతానికి కృషి



టంగుటూరు: వైఎస్సార్ సీపీ బలోపేతానికి కృషి చేస్తానని ఆ పార్టీ ప్రచార విభాగం జిల్లా అధ్యక్షుడు చింతపల్లి హరిబాబు పేర్కొన్నారు. తన నియామకానికి కృషి చేసిన పార్టీ రీజినల్ కోఆర్డినేటర్, ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి, నియోజకవర్గ ఇన్‌చార్జి వరికూటి అశోక్‌బాబుకు కృతజ్ఞతలు తెలిపారు.

జగనన్న పాలనలో సామాజిక న్యాయం

కందుకూరు అర్బన్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బీసీ, ఎస్సీ, ఎస్టీలకు పరిపాలనలో భాగస్వామ్యం కల్పించి సామాజిక న్యాయం అమలు చేస్తున్నారని వైఎస్సార్ సీపీ నాయకుడు పాశం కొండయ్య అన్నారు. స్థానిక వైఎస్సార్ సీపీ కార్యాలయంలో గురువారం విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్సీ అభ్యర్థుల జాబితాలో అత్యధికంగా బీసీ సామాజిక వర్గాలకు కేటాయించడంపై హర్షం వ్యక్తం చేశారు. పాదయాత్రలో ఇచ్చిన హామీ మేరకు వెనుకబడిన వర్గాలకు చట్టసభల్లోకి భాగస్వామ్యం కల్పిస్తున్నారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా సీఎం జగన్ మోహన్‌రెడ్డికి, ఎమ్మెల్యే మానుగుంట మహీధర్‌రెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమంలో నెల్లూరు జిల్లా బీసీసెల్ అధ్యక్షుడు జాజుల కోటేశ్వరరావు, కందుకూరు టౌన్, రూరల్ జేసీఎస్ కన్వీనర్లు ముప్పవరపు కిషోర్, చీమల వెంకటరాజా, సచివాలయం కన్వీనర్లు ద్రోణాదుల చైతన్య, దాసరి బాలాజీ, వడ్లమాని శేఖర్, గాంధ్ల హరిప్రసాద్ పాల్గొన్నారు.

ప్రకృతి సాగుతో అధిక దిగుబడి

టంగుటూరు: పొగాకు రైతులు ప్రకృతి వ్యవసాయ పద్ధతులతో అధిక దిగుబడి పొందవచ్చని వేలం నిర్వహణాధికారి శ్రీనివాసరావు పేర్కొన్నారు. స్థానిక వేలం కేంద్రం పరిధిలోని ఆలకూరపాడులో మర్రిపూడి హరిబాబు అనే రైతు ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో సాగు చేస్తున్న ఎఫ్‌సీఆర్-15 పొగాకును సిరి రకంతో పోల్చి దిగుబడిపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎస్‌జీవో సునీల్ కుమార్, ఫీల్డ్ అధికారి వెంకట్రావు, ఐటీసీ అధికారి వెంకట్రావు, పీఎస్ఎస్ కంపెనీ అధికారి రామాంజనేయులు, రైతు సంఘ నాయకులు, బోర్డు సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులు శాస్త్రవేత్తలుగా ఎదగాలి



చెరువుకొమ్ముపాలెంలో విద్యార్థులను అభినందిస్తున్న హెచ్ఎం, సిబ్బంది

పొన్నలూరు: విద్యార్థులు పాఠశాల దశ నుంచే సైన్సుపై మక్కువ పెంచుకుని భావి శాస్త్రవేత్తలుగా ఎదగాలని ఎంఈఓ రవిచంద్రబాబు ఆకాంక్షించారు. మండంలోని చెరువుకొమ్ముపాలెం జెడ్పీ పాఠశాల విద్యార్థులు అనుదీప్, రంజిత్ జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్‌లో సోలార్ ఇరిగేషన్ సిస్టమ్ అనే ప్రాజెక్టును ప్రదర్శించి తృతీయ బహుమతి పొందడంతో అభినందనలు తెలిపారు. విద్యార్థులు సృజనాత్మకమైన ఆలోచనలతో ఉన్నత స్థాయికి చేరుకోవాలని సూచించారు. కార్యక్రమంలో హెచ్ఎం నాగశైలజ, గైడ్ టీచర్ అనురాధ, సిబ్బంది పాల్గొన్నారు.

సైన్స్ ఫెయిర్‌లో సింగరాయకొండ విద్యార్థిని ప్రతిభ

సింగరాయకొండ: ఒంగోలులో నిర్వహించిన జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలో స్థానిక జెడ్పీ హైస్కూల్ విద్యార్థినికి ద్వితీయ స్థానం లభించినట్లు హెచ్ఎం డి.భారతి గురువారం తెలిపారు. 8వ తరగతి విద్యార్థిని హంషీరా జీవశాస్త్ర ఉపాధ్యాయిని ఎస్.గౌరీ సుజాత పర్యవేక్షణలో రూపొందించిన ఎన్విరాన్‌మెంట్ అండ్ క్లైమేట్ చేంజ్ ప్రాజెక్టు ద్వితీయ స్థానంలో నిలిచి, రాష్ట్ర స్థాయి పోటీకి ఎంపికై ందని హెచ్ఎం వివరించారు. విద్యార్థినితో పాటు గైడ్ టీచర్‌ను అభినందించారు.



ఒంగోలులో బహుమతి అందుకుంటున్న విద్యార్థి ని హంషీరా

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక

హనుమంతునిపాడు: జిల్లాస్థాయిలో జరిగిన వైజ్ఞానిక సైన్సు ప్రదర్శనలో ప్రతిభ కనబర్చి రాష్ట్ర స్థాయిలో జరిగే వైజ్ఞానిక పోటీలకు ఎంపికైన 9వ తరగతి విద్యార్థి ఉస్తేల బాలును హెచ్ఎం, ఉపాధ్యాయులు అభినందించారు. ఉపాధ్యాయులు బొప్పరాజు సుబ్బారావు, గౌస్‌బాష, షేక్ రోహిణా, నాగయ్య, రామయ్య, నాలి వెంకటేశ్వర్లు, బ్రహ్మయ్య, ఆదినారాయణ, షేక్ అలీ పాల్గొన్నారు.

అంగన్‌వాడీలు సమయపాలన పాటించాలి



చెరువుకొమ్ముపాలెంలో కార్యకర్తను ప్రశ్నిస్తున్న సీడీపీఓ మాధవీలత

పొన్నలూరు: అంగన్‌వాడీ కార్యకర్తలు సమయపాలన పాటించి కేంద్రాల అభివృద్ధికి కృషి చేయాలని కొండపి ఐసీడీఎస్ సీడీపీఓ మాధవీలత పేర్కొన్నారు. మండలంలోని చెరువుకొమ్ముపాలెం, కె. అగ్రహారం, బోగనంపాడు, కొత్తపాలెం, రాజోలుపాడు అంగన్‌వాడీ కేంద్రాలను గురువారం ఆమె తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సీడీపీఓ మాట్లాడుతూ.. ప్రతి అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారుల హాజరు శాతాన్ని పెంచాలన్నారు. అలాగే గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు పౌష్టికాహారాన్ని సక్రమంగా పంపిణీ చేయాలన్నారు. ముందస్తు సమాచారం లేకుండా సెలవు పెట్టరాదని స్పష్టం చేశారు. సీడీపీఓ వెంట సూపర్‌వైజర్ రమాదేవి ఉన్నారు.

టిడ్కో కాలనీల్లో మౌలిక వసతులకు చర్యలు

– మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్



టిట్కో గృహాలను పరిశీలిస్తున్న చైర్మన్ అబ్దుల్ గఫార్

కనిగిరి రూరల్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అభివృద్ధి- సంక్షేమం రెండు కళ్లుగా పాలన సాగిస్తున్నారని మున్సిపల్ చైర్మన్ ఎస్‌కే అబ్దుల్ గఫార్ అన్నారు. చాకిరాల సమీపంలోని టిడ్కో గృహాల కాలనీల్లో జరుగుతున్న పనులను గురువారం చైర్మన్ పరిశీలించారు. ఈ సందర్భంగా చైర్మన్ గఫార్ మాట్లాడుతూ ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్ కృషితో రూ. 60 లక్షలతో రోడ్లు, డ్రైనేజీ కాలువలు, తక్షణ పనులు జరుగుతున్నాయన్నారు. అలాగే ఎస్‌టీపీ పనులు రూ.3 కోట్లు మంజూరైనట్లు వెల్లడించారు. గత ప్రభుత్వంలో ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయకుండానే బిల్లులు చేసుకున్నారని ఆరోపించారు. టిడ్కో గృహాలను త్వరగా పూర్తి చేసి లబ్ధిదారులకు అందచేయాలని ఉన్నత సంకల్పంతో సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఉన్నారని కొనియాడారు. మున్సిపల్ వైస్ చైర్మన్ మాణిక్యరావు, మాజీ ఏఎంసీ డైరెక్టర్ బొట్టు శ్రీను నాయుడు, భారతి, మన్సూర్ తదితరులు పాల్గొన్నారు.

కష్టంతో కాదు ఇష్టపడి చదవాలి



మాట్లాడుతున్న తహసీల్దార్ శైలేంద్రకుమార్



నృత్యం చేస్తున్న విద్యార్థినులు

పొన్నలూరు: ప్రతి విద్యార్థి కష్టంతో కాకుండా ఇష్టపడి చదివి భవిష్యత్‌లో అత్యున్నత స్థాయికి ఎదగాలని తహసీల్దార్ శైలేంద్రకుమార్ ఆకాంక్షించారు. పొన్నలూరులో గురువారం ప్రభుత్వ జూనియర్ కళాశాల 22వ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన తహసీల్దార్ మాట్లాడుతూ.. పేదరికం చదువుకు అడ్డుకాదని ప్రతి విద్యార్థి లక్ష్యంతో కూడిన విద్యను అభ్యసించి ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. విద్యార్థులు ఉన్నత విలువలు, మంచి వ్యక్తిత్వాన్ని పెంపొందించుకుని పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలన్నారు. అనంతరం కళాశాల రిటైర్డ్ ప్రిన్సిపాల్ పల్నాటి వెంకటేశ్వర్లు రూ.25 వేలతో సైన్సు ల్యాబ్‌కు బహూకరించిన బల్లలను ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహూతులను అలరించాయి. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రషీద్, హెచ్ఎంలు బి.వెంకట్రావు, వేణుగోపాల్, వ్యాయామ ట్రైనర్ టీవీ రమణ, ముళ్లమూరి వెంకటేశ్వర్లు, అధ్యాపకులు విఠల్, చెన్నకేశవులు, జాన్‌బాబు, వాసు విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

తల్లిదండ్రుల ఆశయాలు నెరవేర్చాలి



సమావేశంలో మాట్లాడుతున్న డీఎస్పీ శ్రీనివాసులు

కందుకూరు రూరల్: విద్యార్థులు వ్యసనాలకు బానిసలు కాకుండా తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చేందుకు కష్టపడాలని డీఎస్పీ కండే శ్రీనివాసులు సూచించారు. పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో గురువారం స్థానిక టీఆర్‌ఆర్ డిగ్రీ కాలేజీలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే క్రమశిక్షణ, మంచి అలవాట్లను అలవర్చుకోని తల్లిదండ్రులను గౌరవించాలని సూచించారు. సెల్‌ఫోన్లకు బానిసలు కావద్దని, అధిక సమయం పుస్తకాలు చదివేందుకు కేటాయించాలన్నారు. రోజులో కొంత సమయం వ్యాయామం చేసేందుకు కేటాయించి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. కష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు చేరినప్పుడే తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చినట్లవుతుందన్నారు. చిన్న చిన్న ఆవేశాలకు లోనై శత్రుత్వం పెంచుకుని గొడవలు పెట్టుకుని కేసుల్లో ఇరుక్కోవద్దని హితవు పలికారు. సమాజానికి సేవ చేస్తూ ఉత్తమ పౌరులుగా ఎదగాలని ఆకాంక్షించారు. సీఐ వెంకట్రావ్, పట్టణ ఎస్సై కిశోర్‌బాబు, కాలేజీ ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ టి.సుబ్బారావు పాల్గొన్నారు.

రైలు నుంచి జారిపడి యువకుడు మృతి



మృతుడు మహ్మద్ అయూబ్

టంగుటూరు: రైలు నుంచి జారిపడి యువకుడు మృతి చెందాడు. ఈ సంఘటన టంగుటూరు సమీపంలో బుధవారం అర్ధరాత్రి జరిగింది. రైల్వే ఎస్సై వెంకటేశ్వర్లు తెలిపిన వివరాలు మేరకు..విశాఖపట్నం దువ్వాడకు చెందిన మహ్మద్ అయూబ్ (35) కొండపి మండలం కె.ఉప్పలపాడు విద్యుత్ ఉప కేంద్రంలో ఔట్‌సోర్సింగ్ ఉద్యోగిగా విధులు నిర్వరిస్తూ టంగుటూరు చెల్లెమ్మతోటలో నివాసముంటున్నాడు. తన భార్య గర్భిణి కావడంతో ఈ నెల 15న విశాఖపట్నంలోని దువ్వాడకు వెళ్లి విధులకు హాజరయ్యేందుకు తిరిగి రైలులో వస్తుండగా టంగుటూరు సమీపంలో రైలు నుంచి జారి పడి అక్కడికక్కడే మృతి చెందాడు. కీమెన్ గుర్తించి రైల్వే పోలీసులకు సమాచారం అందించాడు. విషయాన్ని పోలీసులు కుటుంబసభ్యులకు తెలియజేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని పోస్టుమార్టం నిమిత్తం రిమ్స్‌కు తరలించినట్లు ఎస్సై తెలిపారు.

అమూల్ కేంద్రాల్లో పాల సేకరణ పెంచండి



జరుగుమల్లిలో పాల వెల్లువపై సమీక్షిస్తున్న ఎంపీడీఓ

జరుగుమల్లి(సింగరాయకొండ): జగనన్న పాల వెల్లువ పథకం కింద ఏర్పాటైన అమూల్ కేంద్రాల్లో పాల సేకరణ లక్ష్యాన్ని సాధించాలని ఎంపీడీఓ పి.రామకృష్ణ సూచించారు. జరుగుమల్లి మండల పరిషత్ కార్యాలయంలో గురువారం జగనన్న పాల వెల్లువ పథకంపై అధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. మండలంలోని గ్రామాల్లో 19 సెంటర్లకుగాను 7 చోట్ల మాత్రమే పాల సేకరణ జరుగుతోందని, 250 లీటర్ల పాలు మాత్రమే వస్తున్నాయన్నారు. మిగిలిన 12 సెంటర్లు పనిచేసేలా చర్యలు తీసుకుని పాల సేకరణ పెంచాలని సూచించారు. ఏపీఎం భాగ్యలక్ష్మి, పశువైద్యాధికారి బ్రహ్మయ్య, గ్రామ సచివాలయ వెటర్నరీ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

శిక్షణ శిబిరాలు సద్వినియోగం చేసుకోవాలి



మాట్లాడుతున్న డీడీఎం వెంకటరమణ

కనిగిరి రూరల్: శిక్షణ శిబిరాలను అందరూ సద్వినియోగం చేసుకోవాలని జాతీయ వ్యవసాయ గ్రామీణాభివృద్ధి బ్యాంక్ (నాబార్డ్), జిల్లా అభివృద్ధి మేనేజర్ (డీడీఎం) వెంకటరమణ అన్నారు. మండలంలోని తురకపల్లిలో నాబార్డ్ సంస్థ ఆధ్వర్యంలో శిక్షణ పొందిన పాడుపు మహిళలకు ధృవీకరణ పత్రాలు అందజేశారు. డీఆర్‌పీ పల్లా రత్నకుమారి, ఎఫ్ఎల్ సీ లీలాకృష్ణ, శిక్షకులు అమ్మజాన్, కోర్సు డైరెక్టర్ శ్రీరామమూర్తి, కార్యకర్తలు జి.బాబురావు, సీహెచ్ మయూరి, ఎస్ చంద్రరెడ్డి తదితరులు పాల్గొన్నారు.